ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగ రాజమ్మ, డిఆర్డిఏ పిడి జయదేవ్ అర్యా, వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చితకబాదిన టీచర్ల తొలగింపు

-ఎస్ఓ విజయలక్ష్మికి మెమో జారీ

కంగ్టి, మార్చి 10, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కంగ్టిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏడుగురు విద్యార్థినులపై చితకబాదిన ఉపాధ్యాయినులను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్వర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ రహిమోద్దిన్ తెలిపారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థినులపై పాఠశాల ఉపాధ్యాయిని సురేఖ చితకబాదిన విషయంపై అధికారులు విచారణ చేపట్టిన విషయం పాఠకులకు విధితమే. పాఠశాలలో విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్, డిఈఓలకు నివేదిక అందచేశారు.

ఈ నివేదికను పరిశీలించిన కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులలు గణితం ఉపాధ్యాయిని సురేఖ, పిటి రేణుకలను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు ఎస్ఓ లక్ష్మికి ముమో జారీ చేసినట్లు రహిమోద్దిన్ వివరించారు.

ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజావాణి అర్జీలకు పరిష్కారం చూపాలి

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 10 ప్రభాతవార్త: ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులకు సూచించారు. టైం బౌండ్‌లో ప్రజా ఫిర్యాదులు, వినతులు పరిష్కరించాలన్నారు. సోమవారం మెదక్ సమీకృత కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్‌వో భుజంగరావు, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావులతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ రాహుల్‌రాజ్ ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజావాణికి 60 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా సిద్దిపేటను ఉంచాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

రాష్ట్రంలో సిద్దిపేట మున్సిపాలిటీ ఇతర మున్సి పాలిటీలకు ఎప్పుడు ఆదర్శంగా ఉండాలని సిద్ది పేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంజుల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.75.19 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా వార్షిక బడ్జెట్‌కు సభ్యులు ఏకగ్రీవం గా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీలో మంచి బడ్జెట్ ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మున్సి పాలిటీకి మరిన్ని అవార్డులు తేవాలన్నారు. మున్సిపాలిటీలో ప్రారంభించిన రుతు ప్రేమ, స్టీల్‌బ్యాంక్ నిర్వహణ దేశస్థాయిలో మంచి గుర్తింపును సాధించాయన్నారు. ఈ ఏడు పన్నులు వసూలు చేయడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ వార్డులలో ప్రత్యేక బడ్జెట్‌లోని నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కౌన్సి లర్లు కోరగా అలాంటి వార్డులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కమిషనర్ అశ్రిత్‌కుమార్‌ను ఆమె ఆదే శించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాల న్నారు. మున్సిపల్ చైర్మన్ మంజుల, కమిషనర్ అశ్రిత్‌కుమార్ తదితరులు మాట్లాడారు. సమావేశంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, వరాల కవితసురేష్, వంగరేణకు తిరుమల్‌రెడ్డి, సాకి బాల్‌లక్ష్మీ అనంద్, వినోద్‌గౌడ్, గుండ్ల యోగి తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో విజిలెన్స్ అధికారుల దాడులు

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త: పట్టణంలోని రాయిపల్లి చౌరస్తాలోగల శివరాం రైస్ డిపోలో సోమవారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా దందాను నిర్వహిస్తున్న వ్యక్తి నుంచి 60 బస్తాల బియ్యంను సీజ్ చేశారు. రాష్ట్ర విజిలెన్స్ అధికారి డిఎస్పి వెంకటేశం, ఇన్‌స్పెక్టర్ పండరి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 10: ప్రభతవార్త :

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు 57 దరఖాస్తులను తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 ,సర్వేల్యాండ్ 07, పౌర సరఫరాల శాఖ 02, మార్క్ ఫెడ్ 01, పంచాయతీ పి టి విభాగం 04, పంచాయతీరాజ్ 02, మున్సిపల్ 04, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 09, విద్యాశాఖ 02, వ్యవసాయ శాఖ 01 దరఖాస్తులు వచ్చాయన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లా డుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టిపెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్ఓ పద్మజ రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

గడువులోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లిస్తే 25 శాతం రాయితీ

సంగారెడ్డి జిల్లాకలెక్టర్ వల్లూరు క్రాంతి

మాట్లాడుతున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి బ్యూరో మార్చి 10 ప్రభాతవార్త :

మార్చి 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించినవారికి 25 శాతం రాయితీ వర్తిస్తుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, లేఅవుట్ డెవలపర్‌లతో ఎల్ఆర్ఎస్ విధానంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈనెల 31వ తేదీలోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లిస్తే 25 శాతం వర్తిస్తుందని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. దరఖాస్తుదారులకు ఫోన్ చేసి ఈ నెల 31 తేదీలోగా దరఖాస్తు చేసుకుంటే వచ్చే రాయితీ వివరించాలన్నారు. జీవో నెంబర్ 131 మున్సిపల్ చట్టం ప్రకారం మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లు, లేఔట్లలో ఉన్న దరఖాస్తుదారులకు నూతన ఎల్ఆర్ఎస్ విధానంపై అవగాహన కల్పించి 31లోగా డబ్బులు చెల్లించలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు పంచాయతీరాజ్ అధికారులు బృందాలుగా ఏర్పడి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలన చేయాలన్నారు. వివరాలు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి నిర్ధారించుకోవాలన్నారు. మున్సిపాలిటీలలో వార్డు అధికారులు, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లతో ఒక బృందంగా ఏర్పడి పరిశీలన జరపాలని చెప్పారు. మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ డబ్బులు పూర్తిగా చెల్లించిన వారికి రాయితీ వర్తిస్తుందన్నారు. ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుదారులకు హెల్ప్ డేస్క్, ఏర్పాటు చేయాలన్నరు. మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్‌లు ఆర్డీవోలు, ఎంపీడీవోను ఎంపీడీవోలు ఎప్పటికప్పుడు గ్రామాలలో మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపరిశీలన కార్యక్రమంలో తనిఖీ చేసి అర్హులందరికీ ఎల్ఆర్ఎస్ వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేఅవుట్ డెవలపర్లు అనుమతులేని వెంచర్లలో ప్లాట్లు కొన్నవారికి ఎల్ఆర్ఎస్ చెల్లించేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని అనుమతి లేని ప్లాట్లు లేఔట్లలో స్థలాలు కొన్నవారు వినియోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జెడ్పి సిఇఒ జానకిరెడ్డి, జిల్లా రిజిష్టర్ సుబ్బలక్ష్మి, డిపిఒ సాయిబాబా, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు,లేఅవుట్ డెవలపర్ పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలుసుకున్న జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎస్పి

సంగారెడ్డి టౌన్, మార్చి 10, ప్రభాతవార్త: జిల్లా ఎస్పిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించన పరితోష్ పంకజ్ సోమవారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాద పూర్వకంగా కలుసుకుని పూలబొకెను అందించారు. జిల్లా పరిస్థిలులపై జిల్లా కలెక్టర్ ఎస్పి దృష్టికి తీసుకుపోయినట్లు తెలుస్తోంది.

సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటా...

పోలీసు సిబ్బంది, అధికారుల సంక్షేమానికి తను కట్టుబడి విధులు నిర్వహిస్తానని జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. ఇటీవల ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన బీహార్ రాష్ట్రం, బోజ్పూర్ జిల్లా ఆరాపట్టణంకు చెందిన పరితోష్ పంకజ్ సోమవారం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విధి నిర్వాహణతో పాటు వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. తమకు కేటాయించిన విధులను అంకిత బావంతో నిర్వహించాలన్నారు. పోలీసు ఠాణాకు వచ్చిన ప్రతి వ్యక్తితో ఓపికగా వారు చెప్పింది వినాలని, సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, ఎఒఇ కళ్యాణి, డిఎస్‌పిలు రవీందర్‌రెడ్డి, సత్తయ్యగౌడ్, రామ్‌మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి నరేందర్, జిల్లా ఇన్స్‌పెక్టర్‌లు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



రేణుకా ఎల్లమ్మదేవతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు : ఎమ్మెల్యే

నర్సాపూర్, మార్చి 10, ప్రభాతవార్త : గ్రామాల్లో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో మూడు రోజులు జరుగుతున్న కల్లెట్ల మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా రెడ్డి పాల్గొని శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్ గౌడ్, కవిత వెంకటేష్ గౌడ్, సాయి కార్తీక్ గౌడ్, జన్మల లింగం, రవి గౌడ్, నాగరాజు గౌడ్ ఆంజనేయులు గౌడ్, టిఆర్ఎస్ నాయకులున్నారు ఈ కార్యక్రమంలో బారాసా జిల్లా నాయకులు చంద్రాగౌడ్, మన్సూర్, అన్నయ్యగారి కవితా వెంకటేష్‌గౌడ్, సాయికార్తీక్ గౌడ్, ఎడ్ల పోచయ్య, నిర్వాహకులు గొల్ల సత్తెయ్య ,గొల్ల అర్జున్,గొల్ల శ్రీశైలం,షేక్ హుస్సేన్, నర్సింగ్‌రావు, ప్రసాద్,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను పారదర్శకతతో పూర్తి చేయాలి

హౌసింగ్ కార్పొరేషన్ డిఈ సంజీవరెడ్డి

నర్సాపూర్, మార్చి 10, ప్రభాతవార్త : నర్సాపూర్ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను పారదర్శకతతో సకాలంలో పూర్తి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ డి ఈ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణరావు అధ్యక్షతన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై, ఎల్ఆర్ఎస్ పై ఆయా వార్డుల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డి ఈ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం ఈ నెల 31 వరకు ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం రాయితీ లభిస్తుందని తెలియజేశారు. అందువల్ల దరఖాస్తుదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల సహాయార్థమై పురపాలక సంఘం కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్, మార్చి 10. ప్రభాతవార్త : నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మీదుగా సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 18 లక్షల నిధులు మంజూరు కాగా ఈ సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది.దీంతో ఈసిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో అంతర్గత రోడ్లు బాగవుతాయని ఆమె అన్నారు. ఈ సిసి రోడ్లతో పాటు బిటి రోడ్లను పనులు కూడ చేటకటవల్సి అవసం ఉందన్నారు. ఈమేరకు ఈ రోడ్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పటిష్టవంతంగా నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాది సర్పంచ్ ఉప్పలపు అశోక్, టిఆర్ఎస్ నాయకులు లక్ష్మి నరసయ్య, వెంకటయ్య గ్రామస్తులలో పాటు ఈ కార్యక్రమంలో బారాసా జిల్లా నాయకులు చంద్రాగౌడ్ ,మన్సూర్, టిఆర్ఎస్ నాయకుల్గన్నారు.

ముత్యాల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు రూ. 200 కోట్లు : ఎమ్మెల్యే రోహిత్‌రావు

పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త: మెదక్ నియోజకవర్గం రామాంపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణానికి 2వందల కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముద్దాపూర్‌లో నూతనంగా నిర్మించిన ముత్యాల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టా పన పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే రోహిత్‌రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిల్‌రావు మాట్లాడుతూ విద్యా, వైద్యపరంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, అంతర్జాతీయ స్థాయి విలువలతో 26 ఎకరాల్లో 2600 మంది విద్యార్థులు విద్యను అందుకునేలా రూ. 200 కోట్లతో పాఠశాలను నిర్మించనున్నటు పేర్కొన్నారు. మండలంలో అంతర్జాతీయ స్థాయిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ముద్దపూర్ శివారులో రెండు వంతెనాలతోపాటు ఆలయ వరకు సిసి రోడ్డు, బోరు బావి మంజూరు చేస్తామన్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల గోపాల్‌రెడ్డి, శ్రీకాంతప్ప, త్యార్ల ప్రశాంత్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, గౌస్, నరేందర్‌గౌడ్, ప్రవీణ్ గౌడ్, మల్కప్ప, సంగప్ప, ఆంజనేయులు, అంజయ్య పాల్గొన్నారు.

వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తలు, చైర్మన్ ప్రమాణ స్వీకారం

గుమ్మడిదల, మార్చి 10 ప్రభాతవార్త:

మండలంలోని బొంతపల్లివీరన్నగూడెం వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది ప్రతాప్‌రెడ్డి సోమవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.శశిధర్‌గుప్త ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ గౌడ్, కాట సుధారాణి, నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని శైవ క్షేత్రాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి పునాదులు వేయాలని, చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి హాయంలో చేసిన అభివృద్ధి జీవితకాలం గుర్తుండే విధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గతంలో పని చేసినటువంటి మాజీ చైర్మన్‌లు చిరస్థాయిగా నిలిచిపోయేటటువంటి అభివృద్ధి పనులు చేశారని కొనియాడారు. ధర్మకర్తలుగా ఉప్పునూతల యాదగిరిగౌడ్ వావిలాల, మద్దెటి వీరస్వామి గుమ్మడిదల, పోతరాజు, ఆశ సుధాకర్ కానుకుంట, మండలి శ్రీనివాస్‌గౌడ్ దోమడుగు, ఠాకూర్ బజరంగ్‌సింగ్ మాదారం, పొన్నబోయిన రాజు వీరన్న గూడెం, పూజారి కృష్ణ ఊట్ల, కోటేశ్వర్ గౌడ్ జిన్నారం, భాజ భాస్కర్‌గౌడ్ గుమ్మడిదల, అశోక్ గౌడ్ బొంతపల్లి, మదుపతి శివ నాగులు ఆలయ పూజారి కట్టెనుక గూడెంలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్‌లు సురభి నాగేందర్‌గౌడ్, సద్ది విజయ భాస్కర్ రెడ్డి, భద్రప్ప, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నాయకులు మద్ది వీరారెడ్డి, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం తాజా మాజీ ఎంపీపీ డి. రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, ఎం.నరేందర్‌రెడ్డి, ఇందుల సురేందర్ రెడ్డి, వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, వేణు, సురభి కుమార్ గౌడ్, మహమ్మద్ హుస్సేన్, ఆలయ సిబ్బంది సోమయ్య, పూజారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్‌రెడ్డి

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు

'వార్త'కు స్పందన

మార్కెట్ కమిటీ అవినీతిలో మరో అధికారి సస్పెన్షన్

హుస్నాబాద్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త : హుస్నాబాద్ మార్కెట్ కమిటీలోని సిసిఐ పత్తి కొనుగోలు వ్యవహారంలో మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజుతో పాటు మరి కొంత మంది మార్కెట్ కమిటీ అధికారులు కుమ్ముక్కై కొద్ది రోజుల క్రితం పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శలు రావడంతో ప్రభాతవార్తలో "హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో ఫోర్జరీ సంతకాల గోల" అనే వార్తతోపాటు "మార్కెట్ కమిటీ వ్యవహారంలో మండల వ్యవసాయ అధికారి సస్పెన్షన్", "పాత్రదారి సంగతి సరే మరి సూత్రదారుల సంగతేంటో".. శీర్షికలతో వార్తలు ప్రచురితమైన విషయం తెలిసిందే. అయితే 'ప్రభాతవార్త' ద్వారా విషయం వెలుగులోకి రాగానే జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హుస్నాబాద్ మార్కెట్ కమిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరిపి తమ శాఖ ఉన్నత అధికారులకు నివేదిక పంపించడంతో శాఖ కమిషనర్ గోపి ఏవో నాగరాజును పదిరోజుల క్రితం సస్పెండ్ చేయగా ఈ అవినీతి వ్యవహరంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ కార్యదర్శి దాసరి ప్రభాకర్‌ను సస్పెండ్ చేస్తూ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సురేంద్రమోహన్ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.ఇదిలా ఉంటే సస్పెండ్ అయిన ప్రభాకర్ మార్కెట్ కమిటీలో జరిగిన అవినీతిలో తనకు సంబందమే లేదని తన గోడును వెళ్లబోసుకుంటున్నారు.

డంపింగ్‌యార్డు నిలిపివేసేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

నర్సాపూర్,మార్చి 10. ప్రభాతవార్త : గుమ్మడిదల మండలం ప్యారా నగర్ గ్రామ సమీపంలో నర్సాపూర్ అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న డంపింగ్ యార్డ్‌ను నిలిపివేసేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మురళీధర్‌యాదవ్, ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్‌గుప్తాలు అన్నారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా సోమవారం నర్సాపూర్ పట్టణంలోని 10వ వార్డు మాజీ కౌన్సిలర్ వనముల బుచ్చేష్‌యాదవ్ ఆధ్వర్యంలో 10వ వార్డుకు చెందిన కాలనీవాసులు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్, ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తాలు హాజరై మద్దతు తెలిపారు.నర్సాపూర్‌లో అఖిల పక్షం అధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షలు నేటితో 22 వరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని అడవిలో పల్లెల్లో విషపూరిత కాలుష్యాన్ని వెదజల్లే ఈ డంపింగ్ యార్డ్ ఈ ప్రాంతంలో నిర్మించవద్దని వారు అన్నారు ఈ డంపింగ్ యార్డ్ వల్ల నీటి కాలుష్యం వాయు కాలుష్యం కలుషితం అవుతుందని ఈ ప్రాంతంలోని ప్రజలకు అనేక రూపాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉంది అన్నారు ఈ డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకించేందుకు ఈ ప్రాంతానికి చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉద్యమం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ దీక్షలో పాల్గొన్న వారు చౌటి జగదీష్ రమణారావు. మిర్యాల చంనరద శేఖర్, మిరియాల అశోక్ చక్రవర్తి, యాదగిరి, సుబ్బులు,సాయికిరణ్ చారి, కిరణ్ తదితరులు ఉన్నారు

రిమ్మనగూడలో మహిళ దారుణ హత్య

-అడ్డుకున్న మొదటి భర్తకు గాయాలు

గజ్వేల్, మార్చి 10 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం

ఫోటో-8 విజయశాంతికి శుభాకాంక్షలు తెలిపిన గాలి అనిల్ కుమార్

విజయశాంతికి శుభాకాంక్షలు తెలిపిన అనిల్‌కుమార్

పటాన్‌చెరు, మార్చి 10,ప్రభాతవార్త: తెలంగాణ శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు, మాజీ ఎంపీ విజయశాంతిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ సందర్భంగా విజయశాంతిని బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో నాయకులు గాలి అనిల్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీకి సన్మానం



ఎమ్మెల్సి అంజిరెడ్డిని సన్మానిస్తున్న మాజీ సర్పంచి లక్ష్మణ్

చిన్నశంకరంపేట, మార్చి 10,ప్రభాతవార్త: ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డిని సోమవారం రుద్రారం మాజీ సర్పంచి మంచాల లక్ష్మణ్ ఘనంగా సన్మానించారు. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టబద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలుపొందిన చిన్నమలై అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలి

పటాన్‌చెరు, మార్చి 10, ప్రభాతవార్త: వర్ధమాన ఇంజనీర్లు ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని ఫైటెక్ ఎంబెడెడ్ సేల్స్ డైరెక్టర్ అరుణ్‌కుమార్ సింగ్ ఉద్బోధించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఎమర్జింగ్ ఐవోటీ ధోరణులు, ఆవిష్కరణలు అనే అంశంపై నిర్వహిస్తున్న అధ్యాపక వికాస కార్యక్రమాన్ని (ఎఫ్‌డీపీ) సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ఆవిష్కరణలను నడిపించడంలో ఇంజనీర్ల పరివర్తన పాత్రను నొక్కి చెప్పారు. ఇంజనీర్లు కేవలం సేవ కోసం ఉద్దేశించబడలేదని, వారు కొత్త అవకాశాలు, ఉద్యోగ సృష్టికర్తలుగా అభివర్ధించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, ఫైటెక్ ఎంబెడెడ్, గీతం మధ్య సహకారం ప్రాముఖ్యతను వివరించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, తమ విభాగం ప్రగతి, సాధించిన విజయాలను వివరించారు. ఎఫ్ డీపీ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. సోమవారం అధ్యాపకులకు శిక్షణ ఉంటుందని, మంగళబుధ వారాలలో విద్యార్థులకు వారి నైపుణ్యాలను పెంచుకునేలా శిక్షణ సాగుతుందని ఆయన వెల్లడించారు.

మహిళ లోకానికి దిక్సూచి సావిత్రిబాయి పూలే

కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, మార్చి 10,ప్రభాతవార్త: విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుముదిరాజ్ అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు

గజ్వేల్ టౌన్, మార్చి 10 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ విధి విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్లు, ప్లాట్ల యజమానులు, ఎల్‌టిపిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ గోల్కొండ నర్సయ్య, గజ్వేల్ సబ్ రిజిస్ట్రార్‌లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్-2020 పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఈనెల 31 వరకు చెల్లించి పొందగలరని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎల్ఆర్ఎస్ 2020 దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

చిన్నశంకరంపేట,మార్చి 10,ప్రభాతవార్త: విద్యార్థులు కష్టపడి ఉన్నత ఫలితాలు సాధించాలని ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రీని అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో పాఠశాలను నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాణి కుమార్, శ్రీనివాస్, నాగరాజు, స్వామి, శ్రీమన్, స్వామి, లింగం తదితరులున్నారు. మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ నీటి కుండలను సోమవారం అందించారు. వేసవి కాలం దృష్ట్యా పట్టణంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు నీటి కుండలను అందించినట్లు ఆయన తెలిపారు.

బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓకు సన్మానం

జగదేవ్‌పూర్, మార్చి 10 (ప్రభాతవార్త): మండల కేంద్రంలో దాదాపు సంవత్సర కాలంగా ఎంపిడిఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ బి.యాదగిరిని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిఓ ఖాజా మొయినొద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ఈజిఎస్ సిబ్బంది, ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపిడిఓ యాదగిరికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిఓ ఖాజా మొయినొద్దీన్ మాట్లాడుతూ సంవత్సర కాలంగా మండల అభివృద్ధి అధికారిగా యాదగిరి అందించిన సేవలు మరువలేనివని, మండలాన్ని అన్ని విధాలా జిల్లాలో మొదటి స్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సూపరింటెండెంట్ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్లు శైలజ, వెంకట్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు యాదయ్య, నితిన్‌సాయి, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, సతీష్, ప్రశాంత్, మల్లేశం, తిరుపతి, సంతోష్, ఈజిఎస్ సీఓ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ యాదగిరిని సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

తాండూర్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

-ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త

ఆకాశంలో సగమై..అవకాశాల్లో అగ్రభాగమై నిలుస్తున్న నేటి మహిళాలోకాన్ని కొనియాడకతప్పదని తాండూర్‌ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వాఖ్యానించారు. మహిళాదినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం తాండూర్‌లో ఎస్వీఆర్‌లో నియోజకవర్గమహిళాప్రజాప్రతినిధులు, ఐసిడిఎస్, ఐకెపి, పోలీస్, ఫారెస్టు, ఆర్టీసీ, విద్య, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్‌విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగస్తులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మహిళలు వంటింటికే పరిమితమనే అపోహలు ఉన్నాయని అన్నారు. కానీ నేటిమహిళలు, అవకాశాలను సద్వినియోగం చేసుకొని విశ్వ విజేతలుగా నిలస్తున్నారని కొనియాడారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అన్నారు. నింగి, నేల అనే తేడాలేకుండా అన్నిరంగాల్లో పురుషులకంటే ఎక్కువగారాణిస్తూ దేశప్రగతిలో తమవంతు పాత్ర పోషిస్తున్నారని అభినందించారు. మహిళలకు అవకాశం కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారనే నమ్మకంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీటవేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలనిర్వహణ బాధ్యత అప్పగించారని తెలిపారు. ఇందిరా మహిళాశక్తి ద్వారా స్వయంసహాయక సంఘాలకు తొలివిడతగా 150 బస్సులను అద్దెకు ఇచ్చే వినూత్న కార్యక్రమాన్ని ప్రపంచ మహిళాదినోత్సవం రోజున సిఎం రేవంత్ రెడ్డి శ్రీకారంచుట్టారని వెల్లడించారు. అన్నిరంగాల్లో మహిళలు రాణించాలని, రాష్ట్రప్రతిష్ఠను దశదిశలా వ్యాప్తిచేయాలనే ఉద్దేశ్యంతో ప్రజాప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చెప్పారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

నూతన్‌కల్ గ్రామంలోని మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 10, ప్రభాతవార్త:

మేడ్చల్‌మండలంలోని సోమారం, నూతన్‌కల్ గ్రామాల్లో సోమవారం మల్లన్న జాతరను ఆయాగ్రామాల యాదవసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతరసందర్భంగా స్వామివారి కళ్యాణం, అగ్నిగుండాలు, ఒగ్గుకథలతో పాటు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ ఉత్సవాల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొన్ని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఈసందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, నాయకులు, యాదవసంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల ప్రగతికి ప్రభుత్వం కృషి

-ముద్దెంగూడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య

సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య

షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:

గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ముద్దెంగూడ మాజీ ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్య అన్నారు. షాబాద్ మండలపరిధిలోని సంకేపల్లిగూడగ్రామంలో సిసిరోడ్డు పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సంకేపల్లిగూడగ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.5లక్షల నిధులతో సిసిరోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చినహామీలను దశలవారీగా అమలు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు నరసింహారెడ్డి, చీమల నరసింహులు, సత్యం, గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, జగదీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ కమిటీ కార్యవర్గంను సోమవారం సభ్యులు ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పరిపల్లిలోని జిల్లా ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా కె.రవిచందర్, ప్రధాన కార్యదర్శిగా పి.రవీందర్, కోశాధికారిగ డి.కృష్ణగౌడ్, ఉపాధ్యక్షులుగా పి.బాల్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా పి.రామకృష్ణ, రేణుయాదవ్‌లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రామారావు, శ్రీరాములు, సలహాదారులుగా కె.వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. దీనిలో జిల్లా సభ్యులు టియుడబ్ల్యుజె రాష్ట్ర కోశాధికారి ఎం.వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టి.మల్కయ్య, జిల్లా ప్రెస్‌క్లబ్ మాజీ ప్రధానత కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కమిటీకి ఎన్నికైన అధ్యక్షున్ని, ప్రధాన కార్యదర్శిని, కోశాధికారిని పలువురు కమిటీ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



మేడ్చల్ జిల్లా ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన దృశ్యం

వార్డులలో పర్యటించిన మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్

-సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

హకీంపేట్ సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్ సంధ్య, పాల్గొన్న కమిషనర్ ఆర్‌వి గోపాల్, తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 10, ప్రభాతవార్త:

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ బి.సంధ్య పర్యటించారు. హకీంపేట్‌లోని సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌లో మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలను నాటారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ వార్డులలో స్పెషల్ ఆఫీసర్ బి.సంధ్య పర్యటించి ఇంటి పన్నుల, ఆస్తి పన్నుల వసూల్ విధానాన్ని పరిశీలించి ఇంటి, ఆస్తిపన్నులు సకాలంలో చెల్లించాలని సూచించారు. అదేవిధంగ ఎండాకాలం ప్రారంభమైనందున త్రాగు నీటి సమస్య ఏర్పడకుండ సరఫరాలో నిర్లక్ష్యం లేకుండ త్రాగునీరు సరఫరా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. హకీంపేట్ సిఐఎస్ఎఫ్ క్యాంపస్‌ను సందర్శించి వారు నిర్వహించిన మెగా ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించటంతో ఆమె పాల్గొని మొక్కలను నాటారు. ఆతరువాత తూంకుంటలోని బయోమైనింగ్ సైట్‌ను సందర్శించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్, డిప్యూటీ డిఇఇ జి.సునీత, ఆర్ఓ అర్షద్‌అహ్మద్, ఆర్ఐలు భాస్కర్, రేణుక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎం నిర్ణయం చారిత్రాత్మకం

-మీడియా సమావేశంలో ప్రభుత్వానికి కాంగ్రెస్‌నేతల ధన్యవాదాలు

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, మార్చి 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి రూ.11వేలకోట్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, ఇది ఎంతో గొప్ప విషయమని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పార్టీ సీనియర్ నాయకులు పి.రఘునాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్ అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 55 పాఠశాలలకు నిధులు కేటాయిస్తూ శనివారం జారీ చేయించిన ఉత్తర్వుల వివరాలను విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు యంగ్ ఇండియా రీజనల్ పాఠశాల కూడా ఉండడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పేద, బడుగు, బలహీన మధ్య తరగతి పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడి విద్యను అందించేందుకు సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తుండడం ఒక చరిత్రగా నిలిచిపోతుందని అన్నారు. దేశంలోని ప్రైవేటు పాఠశాలలను తలదన్నేలా ఈ గురుకులాలు ఉంటాయన్నారు. సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే పాఠశాలలో తరగతిగదులతోపాటు అద్భుతమైన క్రీడాప్రాంగణం, గ్రంథాలయం, ల్యాబ్‌లు, డిజిటల్ తరగతుల నిర్వహణకు అవసరమైన వసతులు ఉంటాయని వారు చెప్పారు. అలాగే 120మంది ఉపాధ్యాయులకు కూడా గృహసముదాయాలతోపాటు విద్యార్థులకు సకలసౌకర్యాలు ఉంటాయని వివరించారు. 900మంది ఏకకాలంలో భోజనం చేసే విధంగా డైనింగ్ హాల్ ఉంటుందన్నారు. ప్రపంచంతో పోటీపడేవిధంగా సిలబస్ రూపొందిస్తున్నారని వెల్లడించారు. సమావేశంలో కాంగ్రెస్‌నాయకులు మహ్మద్ ఇబ్రహీం, అగ్గనూరు బస్వం, నర్సింలు, వెంకట్ రెడ్డి, హైదర్ గోరి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అనంతారంలో శ్రీమల్లన్న జాతర

-పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

శ్రీస్వామివారిని దర్శించుకున్న మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న తదితరుల దృశ్యం

శామీర్‌పేట, మార్చి 10, ప్రభాతవార్త:

అనంతారం గ్రామంలో శ్రీమల్లిఖార్జునస్వామి (శ్రీమల్లన్న) సోమవారం జాతర ఘనంగ జరిగింది. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీమల్లన్న జాతరమహోత్సవం అంగరంగవైభవంగ జరిగింది. శ్రీమల్లిఖార్జునస్వామి, భ్రమరాంబ, కేతమ్మల కల్యాణోత్సవం ఘనంగ జరిగింది. జాతర సందర్భంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమల్లన్న జాతరను పురస్కరించుకుని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పాల్గొని పూజలుచేసి దర్శించుకున్నారు.

ఈజాతర కార్య క్రమంలో యాదవసంఘం సభ్యులతోపాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల మాజీ కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె గౌస్‌పాష, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, పలువురు నాయకులు గ్రామ ప్రజలు, యాదవసంఘం కుటుంబాల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సోమేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

చిన్నశంకరంపేట, మార్చి 10,ప్రభాతవార్త: మండల పరిధి వెంకటరావుపల్లిలో సోమవారం నాడు శ్రీ సోమేశ్వర స్వామి 6వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో నూతనంగా సుబ్రమణ్యస్వామి, జంట నాగుల ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత సుధాకర్ దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నధాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాసటగా తెలంగాణ జాగృతి

చిన్నశంకరంపేట,మార్చి 10,ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు పూరి గుడిసె దగ్ధమైన బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు వీరప్పరి రమేష్ గౌడ్ కోరారు సోమవారంమండల పరిధిలోని బొగడ భూపతిపూర్ గ్రామంలో మరాఠీ నరసమ్మ బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించి బియ్యం నిత్యవసర సరుకులు నగదు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూరి గుడిసె కాలిపై సర్వస్వం కోల్పోయిన కుటుంబాన్ని జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు ఆయన వెంట జాగృతి నాయకులు మాజీ ఎంపీటీసీ రాజు వడ్ల బాలకృష్ణబాలకృష్ణ సురేందర్ వెంకయ్య గ్రామస్తులు ఉన్నారు

భీమా చేయడం-ధీమా ఉండండి

-ఖేడ్ ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ లతిబొద్దిన్

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త: జీవిత భీమాలో పాలసి తీసుకుని ధీమా జీవితాన్ని గడపాలని నారాయణఖేడ్ జీవిత భీమా శాఖ మేనేజర్ లతిబొద్దిన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో కోల్లపల్లికి చెందిన బేకరీ యాదయ్య జీవిత భీమా పాలసి తీసుకుని ఇటీవల అకాల మృతి చెందడంతో పాలసీ దారు నామిని బెంగరి అనితకు 4లక్షల 30వేల రూపాయల డెత్ క్లయిమ్ ను అందచేశారు. కార్యక్రమంలో ఎల్ఐసి ఏజంట్లు తుకారాం, దుర్గయ్య, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు అభినందనీయం

గజ్వేల్, మార్చి 10 (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు, టివైఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో తన అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేయడంతో పాటు కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా పలు యువజన సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ తలకొక్కుల రాజు చేస్తున్న సేవల గురించి కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాల ఏర్పాటు చేస్తూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వ్యక్తి తలకొక్కుల రాజు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టివైఆర్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ శివసాగర్, చిలసారం ప్రవీణ్, సాదక్‌పాషా, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్, అజయ్, హరికృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:

సిఎం సహాయనిధి పథకం ద్వారా వైద్యం చేయించుకున్న బాధితులకు ఆర్థికసాయం అందుతుందని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ ఫకీర్‌టెక్యాకు చెందిన మహిళ భానుప్రియకు సంబంధించి సీఎం సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతులమీదుగా అందజేశారు. భానుప్రియ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు అధికంకావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకుంది. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.25,500లు మంజూరు కావడంతో భానుప్రియ భర్త సంతోష్‌నాయక్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్‌టీసెల్ అధ్యక్షులు-మాజీ వార్డుసభ్యులు వర్మ పవన్ నాయక్‌తో కలిసి చెక్కును ఇచ్చారు.

సిసి కెమెరాలు ఏర్పాటుకు చేయూతనిచ్చిన కొండ పరమేష్‌గౌడ్

శంషాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:

శంషాబాద్ పురపాలకసంఘం పరిధిలోని తొండూపల్లి 11వార్డ్ హైదరాబాద్ బెంగళూరు నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై సిసి కెమెరాలు ఏర్పాటుచేయడానికి భారతీయ జనతా పార్టీ నాయకుడు కొండా పరమేష్ గౌడ్ ముందుకు వచ్చారు. శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ నరేందర్ సూచన మేరకు కొండ పరమేశ్‌గౌడ్ 40వేల రూపాయలు సిసి కెమెరాల ఏర్పాటుకు విరాళం అందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అసాంఘికశక్తుల ఆటకట్టించడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. రేనట్ల అశోక్‌గౌడ్. దామోదర్ గౌడ్ (చంటి) పాల్గొన్నారు.

గొప్ప సంఘసంస్కర్త సావిత్రీబాయిపూలే

-ఎంఈఓ మనోహర్

షాద్‌నగర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:

ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు రచయిత్రి, విద్యా ఉద్యమకారిణి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాల నేతలు పూలేదంపతుల

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

కొమురవెల్లి, మార్చి 10,ప్రభాతవార్త : మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్ర ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి,సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను సోమవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గీతాసెల్ జిల్లా కన్వీనర్ ఘన బోయిన శ్రీనివాస్‌గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, నాయ కులు కొయ్యడ నవీన్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి బాబు, మద్దికుంట కరుణాకర్,బచ్చలి రాజు,దండు బాలచందర్, శ్రీరాములు,ప్రకాష్ పాల్గొన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్‌కు ఘన సత్కారం

బిజెపి జిల్లా నూతన అధ్యక్షులు శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, మార్చి 10,ప్రభాతవార్త :జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ పెద్దమ్మ దేవాలయం సిరిసిల్ల రోడ్డు ఆధ్వర్యంలో నూతనంగా ఇటీవల బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా బైరి శంకర్ ముదిరాజ్‌ను సోమవారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు బిజెపి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో 3 జిల్లా పదవులను ముదిరాజ్‌లకు కట్టబెట్టిందన్నారు. తనకు జిల్లా బిజెపి అధ్యక్ష పదవి అప్పగించిన పార్టీ అధిష్టానికి ముదిరాజ్‌ల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తోట్ల పర్శరాములు, మండల శ్రీశైలం, సుతారి లింగం, మల్యాల కిషన్, బైరి యాదగిరి, గాడిచర్ల సతీష్, తోట్ల పర్శరాములు,నాయిని కృష్ణ, యాదగిరి,కేసారి శేఖర్, సుతారి కార్తీక్, గుర్రాల భూమేష్, కోదూరి వెంకటేష్, బాలకృష్ణ, లడ్డు నరేష్, కనకరాజు, రాజు, శ్రీను, సంతోష్, కరుణాకర్, ప్రశాంత్, శ్రీనాథ్, రాందేని నరహరి పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వారి కళ్యాణమహోత్సవం

స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, మార్చి 10, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని పారుపల్లి వీధి శ్రీపాత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి సేవా సమితి ఆధ్వర్యంలో 55వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడో రోజు సోమవారం శ్రీ భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నిత్య హవనంతోపాటు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ, పార్టీ నాయకులు గాడిపల్లి రఘువర్దన్‌రెడ్డి, గంప మహేందర్‌రావు తదితరులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాడిపల్లి రఘువర్దన్‌రెడ్డి స్వామి వారికి రూ.లక్ష విరాళంగా అందించారు.

చిన్నకోడూరులో భారీ డప్పుల ప్రదర్శన

చిన్నకోడూరులో డప్పుల పదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, మార్చి 10, ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ అమాలయ్యే వరకు గ్రూప్ ఫలితాలను నిలిపి వేయాలని ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్‌మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చిన్నకోడూరులో సోమవారం భారీ డప్పుల ప్రదర్శన నిర్వహించారు. మాదిగలు నిర్వహించిన డప్పుల ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ గతంలో ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. తెలంగాణలో అత్య ధికంగా ఉన్న మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలన్నారు. వర్గీకణ మూడు గ్రూపులుగా కాకుండా ఎబిసిడిలుగా వర్గీకరించాలన్నారు. మాదిగల జనాభా నిష్పత్తి 11శాతంగా రిజర్వేషన్లు కేటాయించాలన్నారు.కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు రంజిత్, కొమ్ము రాజు, పర్శరాములు, కొలను రమేష్, జంగపల్లి రాజు, ఎర్ర మురళి, గాజుల రవి, జర్నలిస్టు గాజుల రవి, గాజుల బాబు, నందు, నాగరాజు పాల్గొన్నారు.

కురుమల ఆర్థిక సంపద పెరగాలి : ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట, మార్చి 10,ప్రభాతవార్త: కురుమల ఆర్థిక సంపద పెరగాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధి బాగేర్తిపల్లిలో నిర్వహించిన బీరప్ప జాతర ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీరప్ప స్వామి దీవేనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే రోహిత్‌రావును కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతంపలికి, గొంగడితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ సర్పంచులు రాజిరెడ్డి, నిరజ, మాజీ డీసీఎంస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాయకులు రాజ్ కుమార్‌గౌడ్, రమేష్‌గౌడ్, అశోక్‌నాయక్ పాల్గొన్నారు.

గొంగడితో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కురమ సంఘం సభ్యులు

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
త్వరలో కోవర్టుల పనిపడతాం
మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మాట్లాడుతున్న మైనంపల్లి హన్మంతరావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను గ్రామాల్లో, పట్టణాల్లో, మండల కేంద్రాలలో రెపరెపలాడించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి సర్కారు ముందుకు సాగుతుందన్నారు.గత బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబీకులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కాదు దోచుకోవడం దాచుకోవడం చేశారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబీకులకు దోచుకోవడం, దాచుకోవడం వెన్నతో పెట్టిన విద్య అన్నారు. బిఆర్ఎస్ 10 ఏళ్ల లో చేయని అభివృద్ధి సంక్షేమం సిఎం రేవంత్‌రెడ్డి యేడాది పాలనలో చేసి చూపిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని సిఎం రేవంత్‌రెడ్డి దశల వారిగా నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కొండగట్టు, మూసాయిపేట సంఘటనలు జరిగితే పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు ఎల్ఎల్బీసీ టన్నెల్ సంఘటను రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్‌పార్టీలో కోవర్టులపై ప్రత్యేక దృష్టిసారించడం జరిగిందని కోవర్టులను పార్టీ నుంచి బహిష్కరిస్తామన్నారు. కోవర్టుల భరతం పడితేనే సిద్దిపేటలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పేడితే చర్యలు తప్పవన్నారు.కోవర్టులకు నామినేటేట్ పోస్టులు ఇచ్చే ప్రసక్తిలేదన్నారు. పార్టీకి మోసం చేయకుండా కార్యకర్తలు, నాయకులతో పనుపు బియ్యంతో ప్రమాణం చేయిస్తానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే సత్తా ఉన్న వారు నామినేటేడ్ పోస్టులకు దూరంగా ఉండాలన్నారు. వెంకటేశ్వరస్వామి మీద చేసిన ప్రమాణ ప్రకారం సిద్దిపేట నుంచి వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగుతానని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు మాట్లాడారు. సమావేశంలో పార్టీ నాయకులు గూడూరి శ్రీనివాస్,నరకుల శివప్ప, తాడూరి శ్రీనివాస్‌గౌడ్, బొమ్మల యాదగిరి, లక్ష్మీ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐకి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ఎండుతున్న పంటలకు నీరందించాలి

చేర్యాల, మార్చి 10, ప్రభాతవార్త : తపాస్‌పల్లి రిజర్వాయర్‌లోకి దేవాదుల నీటిని నింపి పొలాలకు నీరందించి, ఎండిపోయిన పంటలను పరిశీలించి ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్‌మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్ఐ రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం వెంకటమావో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోకపోవడంతో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలను నింపి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గొర్రె శ్రీనివాస్,నాగపురి కనకయ్య,దర్శనం రమేష్, రేపాక కుమార్, మోకు ఇంద్రారెడ్డి, దొండకాయల సంపత్, ఎండి.కరీం, రాళ్లబండి భాస్కర్, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, రవీందర్, బాలయ్య, చంద్రమౌళి, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ఖేడ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వాసర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణానికి 200 కోట్లు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే పేర్కొనాన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విలువలతో కూడిన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. పాఠశాలలో 2600 మంది విద్యార్థులు విద్యను అందుకోనున్నట్లు వివరించారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని అమలు చేస్తామన్నారు.

స్వర్గీయ ప్రసాద్ గౌడ్ ఆశయాలను కొనసాగిస్తాం

శివ్వంపేట, మార్చ్ 10(ప్రభాతవార్త) : స్వర్గీయ ప్రసాద్‌గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని గూడూరు గ్రామంలో 20వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమాధి వద్ద పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ స్వర్గీయ ప్రసాద్ గౌడ్ నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎన్నో సేవాకార్యక్రమాలు చేశాడని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రసాద్ గౌడ్ ఆశయ సాధన కోసం ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం వివిధ పాఠశాలలో పిల్లలకు వర్ధంతి సందర్భంగా పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, అడ్వకేట్ హనుమంత్, కుమ్మరి భాస్కర్, ట్రస్ట్ సభ్యులు కొంతంపల్లి సత్యనారాయణ, చిన్న రెడ్డి, కుమ్మరి లక్ష్మీనారాయణ, తీగల ముత్యాలు, బొమ్మన బోయిన మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రసాద్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న శివకుమార్ గౌడ్, గ్రామస్తులు

మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాస్

ఇష్టపడి చదివితే ఉన్నతస్థాయికి ఎదుగుతాం : ఎస్ఐ

కొండపాక, మార్చి 10, ప్రభాతవార్త : పుస్తకాలను తల దించుకొని చదివితే జీవితంలో తల ఎత్తుకొని బ్రతికేలా ఉంటారని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. సోమవారం తెలంగాణ మోడల్ స్కూల్‌లో గజ్వేల్ షీటీం బృందం, భరోసా కేంద్రం సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ అన్నారు. మహిళలకు ఉన్న చట్టాల గురించి, షీ టీం నిర్వహిస్తున్న విదులను, ర్యాగింగ్, ఈవ్ టిజింగ్, పోక్సో, యంటి హుమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగహన కల్పించారు. భరోసా కేంద్రం సిబ్బంది సోని, హరిత, వినోద మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని సూచించారు. సోషల్ మిడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత బాగుటుందన్నారు. చదువుకునే వయస్సులో చేడు అలవాట్లకు బానిస కావద్దన్నారు. మహిళాల రక్షణకు ఎప్పుడు షీ టీం సిద్దంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ యజ్ఞశ్రీ, ఉపాధ్యాయుల బృందం, షీటీం బృదం శ్రీరాములు, ఎఎస్ఐ లావణ్య, మహేష్ పాల్గొన్నారు.

రక్తదానం...అవయవ దానంలపై గోడపత్రిక ఆవిష్కరణ

రామాయంపేట, మార్చి 10, ప్రభాతవార్త : రక్తదానం, అవయవదానంపై సమాజంలో ప్రజలకు అవగాహన కల్పించాలని లయన్స్ క్లబ్స్ ఇంటర్ నేషనల్ జిల్లా 320 డి గవర్నర్ నగేష్ పంపాటి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని రాగి కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం జరిగిన లయన్స్ జిల్లా 320-డి 19వ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో రామాయంపేట లయన్స్‌క్లబ్ చార్టర్ సభ్యులు లయన్ డా.ఏలేటి రాజశేఖర్‌రెడ్డి రూపొందించిన తన 18వ రక్త అవయవదాన గోడపత్రికను విడుదల చేస్తు ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు, ఏరియా గాట్ లీడర్ ఆర్.సునీల్ కుమార్‌తో పాటు ఇతర లయన్స్ నాయకులు లయన్ ఏ. అమర్నాథ్‌రావు, గవర్నర్ ఎలెక్ట్, లయన్ ఎం. విజయలక్ష్మి ఫస్ట్ వైస్ గవర్నర్ ఎలెక్ట్, లయన్ డిచ్‌పల్లి నరసింహ రాజు సెకండ్ వైస్ గవర్నర్ ఎలెక్ట్, లయన్ కె. సూర్యనారాయణ జి.ఎల్.టి ఎక్స్టెన్షన్ లీడర్ మరియు ఇతర లయన్స్ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయండి

చౌటకూరు, మార్చి 10, ప్రభాతవార్త: మండలంలో అక్రమ మట్టి దందా వ్యాపారాన్ని అడ్డుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ డిమాండ్ చేశారు తాడ్లానిపల్లి చౌరస్తా వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నత్తి దశరత్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో కొందరు అక్రమార్కులు మాపియాగా ఏర్పడి పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి దామోదర్ అనుచరులమని, దందాకు పాల్పడుతున్నామని ఆరోపించడాన్ని నత్తి దశరథ్ ఖండించారు. పోలీసులు, మైనింగ్ అధికారులు ఆక్రమార్కుల నుంచి ముడుపులు అందుకుంటూ అక్రమార్కులకు సహకరిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. మండల అధికారులు స్పందించి అక్రమాన్ని అడ్డుకట్ట వేయకుండా జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాకులు కలాలి ఈశ్వర్‌గౌడ్, జి శ్రీనివాస్‌రెడ్డి, వసంత్‌గౌడ్, రఘునాయక్, మహేందర్‌రెడ్డి,వడ్ల ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నత్తి దశరథ్

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : నర్సారెడ్డి

గజ్వేల్, మార్చి 10 (ప్రభాతవార్త):
కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఆదేశాలతో కులగణన చేపట్టి బిసిలకు సముచిత న్యాయం కల్పిస్తుండగా ఎస్సీ వర్గీకరణతో అట్టడుగు వర్గాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో అవకాశం దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలకు అవకాశం కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత దక్కుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య, మౌలిక వసతులు, పక్కా భవన నిర్మాణాల కోసం రూ.11వేల కోట్లు ప్రభుత్వం కేటాయించినట్లు స్పష్టం చేశారు. అలాగే గజ్వేల్ అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి అవసరమైన నిధులు మంజూరు చేస్తుండగా, సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 5 కోట్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుండగా, రూ.5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణాలు ప్రారంభించగా, త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు అజహర్, లక్ష్మారెడ్డి, సుఖేందర్‌రెడ్డి, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, అక్కారం యాదగిరి, కరుణాకర్ రెడ్డి, అమరేందర్‌రెడ్డి, డప్పు గణేష్, అజ్గర్, మాజీ సర్పంచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభిస్తున్న డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి

కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

ఎస్ఐ అభిలాష్

కోహెడ, మార్చి 10, ప్రభాతవార్త : విద్యార్థులు చిన్నతనంననుంచే ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దానికనుగుణంగా కష్టపడి చదువుకోవాలని ఎస్ఐ అభిలాష్ అన్నారు. మండల పరిధిలోని శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, మానవ అక్రమ రవాణా నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. బాల్య వివాహాలు మానవ అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.సెల్‌ఫోన్ అవసరం మేరకే వినియోగించాలన్నారు. విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, యవతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబరు 8712667434 కాల్ చేయాలన్నారు. మహిళల రక్షణకు షీ టీం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సరళ, షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంతకు బహిరంగ వేలం

హుస్నాబాద్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త : హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించే వారసంత/తైబజార్(మేకలు,గొర్రెలు,పశువులు) అంగడి నిర్వహణ 2025-2026వ సంవత్సరం కొరకు వచ్చే సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్ ఒక ప్రటకనలో తెలిపారు. ఆసక్తి గల వారు ధరావత్తు రూ. 10 లక్షల కమిషనర్ మున్సిపాలిటీ పేరున డిడి లేదా నగదుతో రూ. 5 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 15 వరకు అవకాశం ఉందన్నారు.

ఆలయ ఈవో, అధికారుల నిర్లక్ష్యం వల్లే తప్పిదాలు

కొమురవెల్లి, మార్చి 10,ప్రభాతవార్త : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ తాత్కాలిక సిబ్బంది ఫోన్ పే ద్వారా డబ్బులు వసూలు చేసి రూ. 500 స్పెషల్ దర్శనంగుండా అక్రమంగా పంపుతున్నారని గ్రామ యువత సోమవారం ఆరోపించారు. గతంలో ఇలాంటి విషయాల్లో ఈవో జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకున్నారన్నారు. వివిఐపి పాసులు ఇష్టారాజ్యంగా ఇస్తున్నారని.. దీంతో ఆలయ ఆదాయానికి గండి పడుతుందన్నారు. చేతివాటం ప్రదర్శించే తాత్కాలిక సిబ్బందిని వెంటనే తొలిగించాలన్నారు. ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ ద్వారా మురుగునీరు వలన భక్తులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెతంనే మురుగునీటిపై శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో గ్రామ యువత ఏర్పుట మహేష్, సనాది కరుణాకర్, ఉప్పల వంశీ. దొడ్ల ప్రవీణ్, గజ్జె వెంకటేష్, మ్యాకల నిఖిల్,పాశం భరత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

కొమురవెల్లి, మార్చి 10,ప్రభాతవార్త : మండల పరిధిలోని లెనిన్‌నగర్‌కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త దాసరి ప్రభాకర్ ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రభాకర్‌కు పార్టీలో సభ్యత్వం ఉండడంతో పార్టీ తరుపున రూ.2 లక్షల బీమా చెక్కు మంజూరు కావడంతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తలారి కిషన్,రాకం భాస్కర్ ఉన్నారు.

ఎండిన పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

ఎండిపోయిన వరి పంటలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, మార్చి 10, ప్రభాతవార్త : పట్టణంలో ఎండిన వరి పంటలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి మేడిశెట్టి శ్రీధర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి మాట్లాడుతూ ఎన్నికల్లో అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుందన్నారు. పొలాలకు నీరందించక పోవడంతో ఎండిపోయి రైతులు నష్టపోయి అప్పులపాలయ్



సావిత్రిబాయి పూలే వర్ధంతిని జరుపుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు

న్యాల్‌కల్, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి, మాజీ ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, నాయకులు అఖిల్, శాంతు, మహేష్, హనుమంత్, జగన్నాథ్‌గౌడ్, సాయినాథ్ పాల్గొన్నారు.

మనూర్‌లో...



మనూర్‌లో సావిత్రిబాయి పూలే వర్ధంతిని జరుపుకుంటున్న దృశ్యం

మనూర్, మార్చి 10, ప్రభాతవార్త : మండల కేంద్రంలో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను మాజీ ఎంపిటిసి సభ్యులు రవీందర్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువు కోసం చేసిన కృషిని మాజీ ఎంపిటిసి సభ్యులు రవీందర్ కొనియాడారు. కార్యక్రమంలో యేసయ్య, మాణయ్య, భూమయ్య, విజయ్‌కుమార్, సుకుమార్, అభినేజార్, డేవిడ్, సుశీలమ్మ, ప్రమీల, రూత ఏలీషా తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో...

పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

రామాయంపేట, మార్చి 10, ప్రభాతవార్త : సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం రామాయంపేట పట్టణంలోని పూలే విగ్రహాల చెంత ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళా హక్కులను సాధించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రమైన గంగారాములు, సుంకోజు దామోదర్, అల్లాడి వెంకట్, శశికాంత్, గుగులోత్ సురేష్, రెడ్డమైన నరేష్, దేవుని రవి, పిట్ల శ్రీశైలం, పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగల్‌గిద్దలో...

తహసీల్దార్ కార్యాలయంలో సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నాగల్‌గిద్ద, మార్చి 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ హనుమంత్‌రెడ్డి, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గణపతి, రెవిన్యూ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.

కంచి కామాక్షిని దర్శించుకున్న కార్పొరేటర్



కంచి కమాక్షి అమ్మవారిని దర్శించుకుంటున్న సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, మార్చి 10, ప్రభాతవార్త: భేల్ టౌన్‌షిప్‌లోని శ్రీవిశ్వ కర్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయ పుష్కర బ్రహ్మోత్సవాలకు భారతినగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురష్కరించుకుని హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పుష్కరించుకుని కార్పొరేటర్ ఆర్థిక సహాయం అందచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మాయ బ్రహ్మ, దేవేంద్రచారి,ప్రసాద్, పాండు చారి, రాములు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

రామచంద్రాపురం, మార్చి 10, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న బాల విహార్ పార్కులో చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి, సుందరీకరణ పనులను సోమవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ డీఈ నరేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప నగేష్ మాట్లాడుతూ త్వరలోనే సుందరీకరణ పనులు పూర్తవుతాయన్నారు. పార్కులో మిగిలిన ఉన్న కాంపౌండ్ వాల్, ఓపెన్‌జిమ్, లైటింగ్‌ల కొరకు నిధులు మంజూరు అయినట్లు, త్వరలోనే టెండర్లు ముగిసాక పార్కును అన్ని హంగులతో ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఐలాపూర్ ఐలేష్, ఎల్వర్తి మల్లేశ్, పీటర్, సామ్రాట్, బైకన్ నవీన్ యాదవ్, రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాల విహార్ పార్కులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న పుష్పనగేష్

సంగారెడ్డి జిల్లా ఎస్పీగా పరితోష్ పంకజ్ బాధ్యతల స్వీకరణ

సంగారెడ్డి బ్యూరో మార్చి 10 ప్రభాత వార్త : సంగారెడ్డి జిల్లా నూతన ఎస్పీగా పరితోష్ పంకజ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆయన 2020 బ్యాచ్‌కు చెందిన ఐపియస్. స్వస్థలం ఆరాపట్టణం, బోజ్పూర్‌జిల్లా, బీహార్ రాష్ట్రం. గతంలో భద్రాచలం అదనపు ఎస్పీగా, భద్రాద్రి కొత్తగూడెం ఓయస్‌డిగా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. డ్యూటీపరంగా లేదా పర్సనల్‌గా ఎలాంటి సమస్యలున్నా నేరుగా నా దృష్టికి తీసుకురాలని సూచించారు. సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉంటానని అన్నారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యను ఓపిగ్గా విని సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. సివిల్ తగాదాలలో తలదూర్చకూడదని, చట్టానికి అనుగూణంగా నడుచుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. శాంతి భద్రతల రక్షణలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రత విషయమై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అల్లరి మూకలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో క్రిమినల్, నేరస్తుల కదళికలపై ప్రత్యేక నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావ్, ఎఓ ఇ.కళ్యాణి, డియస్పీలు రవీందర్ రెడ్డి, సత్యయ్య గౌడ్, రామ్ మోహన్‌రెడ్డి, వెంకట రెడ్డి, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఎఆర్ డియస్పీ నరేందర్, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న పరితోష్ పంకజ్

మాట్లాడుతున్న పాండు

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

-యువజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పాండు

ఝరాసంగం, మార్చి 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హామి చేసిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి యువజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని పాండు విమర్శించారు. సోమవారం పార్టీ కార్యకర్తలతో కలిసి మాట్లాడుతూ రైతు భరోసా, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, పింఛన్లు, రేషన్‌కార్డులు, సబ్సిడీ విత్తనాలు, యువతకు ఉద్యోగ కల్పనలు అమలు చేయడంలో ప్రభుత్వ పూర్తిగా విఫలయం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం సఖ్యతగా లేక రావాల్సిన నిధులను సాధించుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీ పాలక వర్గం లేక కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాక గ్రామాల్లో పరిపాలన అస్థవ్యస్తంగా మారిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు కోట వెంకటేశం, నాయకులు హరీష్‌పాటిల్, గోరఖ్నాథ్, రాజు, రమేష్, సంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ

బెల్లాపూర్‌ను ప్రారంభమైన పాదయాత్ర పల్లకి సేవ

మనూర్, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని బెల్లాపూర్ దత్తగిరి ఆశ్రమంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్ర పల్లకి సేవను ప్రారంభించారు. బెల్లాపూర్ నుంచి మనూర్‌కు పాదయాత్రపల్లకి సేవ చేరుకుంది. పాదయాత్ర పల్లకి సేవకు గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో ఆహ్వానం పలికి పల్లకిని దర్శించుకున్నారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఝరాసంగం మండలం బర్దీపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు డాక్టర్ సిద్ధయ్యస్వామి, గ్రామస్థులు, పాదయాత్రికులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అల్లాదుర్గం, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సోమవారం కళ్యాణలక్ష్మి చెక్కులను కాంగ్రెస్ నాయకులు, తమసీల్దార్ మల్లయ్యలు పంపిణి చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 26 మందికి చెక్కులు పంపిణి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, నాయకులు సుభాష్‌రావు, సురేష్ గుప్త, బాలకిషన్, శ్రీశైలం, బేతయ్య, పోచయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పోతులబోగుడలో బిటి రోడ్డు ప్రారంభం

వట్‌పల్లి, మార్చి 10, ప్రభాతవార్త: మండల ఫరిధిలోని పోతులబోగుడ గ్రామంలో పెద్దపూర్ నుంచి పోతులబోగుడ వరకు బీటీ రోడ్డు సోమవారం ప్రారంభిచారు. అల్లాదుర్గ్ మెటల్‌కుంట రోడ్డు నుండి పోతులబోగుడ నుండి పెద్దాపూర్ వరకు 5 కి.మీ రోడ్డు పనిని వట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుండి సరైన రోడ్డు లేకపోవడంతో ఈ గ్రామాలకు వెళ్లె వాహనదారులకు ఇబ్బందిగా ఉండేది. ఈ బీటీ రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి విఠల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సుధాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్‌రావు పాటిల్, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వట్‌పల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఈశ్వరయ్య, ముఖ్య నాయకులు వినయ్ గౌడ్, మల్లికార్జున్ పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హబీబుద్దీన్, కుతుబ్ మియా, పెద్దన్న, మార్కెట్ డైరెక్టర్ దిగంబర్ రావు, మెదుకుంద గ్రామ అధ్యక్షులు కచూర్ రావు, సంగన్న, నర్సింహగౌడ్, యువజన నాయకులు నాగరాజు, మజర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త: హైద్రాబాద్‌లోని హైటెక్ సిటీ యశోద ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్న మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ నూర్జహాన్ బేగంను మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సోమవారం ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎంపిటిసి సభ్యులు ముజామిల్, ప్రసాద్, షరీఫ్ తదితరులు ఉన్నారు.



మనూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకుంటున్న విద్యార్థులు

మనూర్ జడ్పీహెచ్ఎస్‌లో ఆత్మీయ సమ్మేళనం

మనూర్, మార్చి 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాడు ఒక చోట చదువుకున్న విద్యార్థులు సోమవారం ఒక చోట చేరుకుని నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ రోజులను కులాసాగా గడిపారు. నాడు విద్యాబుద్ధలు చెప్పిన ఉపాధ్యాయులను సమ్మేళన కార్యమ్రానికి ఆహ్వానించి శాలువా పూలమాలలతో సత్కరించి జ్ఞాపికనలు అందచేసి ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, నర్సప్ప, సాయిబాబా,మహేష్, మారుతి, ఈశ్వర్,భగవందాస్ సింగ్, కిషన్‌రావు, దిల్దార్, విద్యార్థులు మైపాల్‌రెడ్డి, బసిరెడ్డి, బాగారెడ్డి, శ్రీను, దశరథ్, వైద్యనాథ్, బస్వరాజన,సంగారెడ్డి, ప్రవీణ్ కుమార్, అనిల్‌రెడ్డి, అర్జున్, నరసింహారెడ్డి, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డికి సన్మానం

ఎమ్మెల్సీ అంజిరెడ్డిని సన్మానిస్తున్న బిజెపి నేత బలరాం

రామచంద్రాపురం, మార్చి 10, ప్రభాతవార్త: పట్టభద్రులు ఎమ్మెల్సీగా విజయం సాధించిన సి.అంజిరెడ్డిని సోమవారం శ్రీబాలాజీ ఫౌండేషన్ చైర్మన్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సంతోష్, యాదగిరి, గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్ పేరున ప్రత్యేక ప్రార్థనలు

సంగారెడ్డి బ్యూరో, మార్చి 10 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఖరారు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఏఐసీసీ, సీఎం రేవంత్‌రెడ్డిలకు అద్దంకి అభిమాని హన్మకొండ దయాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రధాన పాత్రపోషిస్తూ తన గళాన్ని వినిపించిన మహోన్నత నేత అద్దంకి దయాకర్ అని, ఆయన ఎంతో సహనంతో పార్టీపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీని ఎంతో ఉన్నత స్థాయికి పెంచారని అన్నారు. అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం పట్ల అద్దంకి దయాకర్ అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ మెదక్ కేథడ్రల్ చర్చిలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేయించినారు. అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడం అంటే ఆయన త్యాగానికి, నిబద్ధతకు ఇచ్చే గౌరవం అని హన్మకొండ దయాసాగర్ కొనియాడారు.

చర్చిలో అద్దంకి దయాకర్ పేరున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త: అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని అటవీ ప్రాంతంలో సోమవారం జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా తొగర్‌పల్లికి చెందిన గౌరెల్లి వినోద్‌రెడ్డి(33) వల్లబుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. ఈ నెల 7వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లి రాత్రికి ఎంతకూ ఇంటికి తిరిగిరాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, సన్నిహితుల వద్ద ఆచూకి కోసం యత్నించినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. సోమవారం ఏడుపాలయ సమీపంలో మృత దేహం గుర్తించిన పోలీసులు మృతుడు వినోద్‌రెడ్డిగా గుర్తించారు. మృతదేహం తలకు బలమైన గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా మృతుడి సోదరుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శిని నిలదీసిన గ్రామస్థులు

పుల్‌కల్, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోని సింగూర్ పంచాయతీ కార్యదర్శి అవినీతికి అలవాటుపడ్డారంటూ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ కార్యదర్శిని గ్రామంలోని నడి బజారులో సోమవారం నిలదీశారు.సోమవారం ఎంపిడిఓకు పంచాయితీ కార్యదర్శిని మార్చాలని డిమాండ్‌చేస్తూ సింగూర్ గ్రామస్థులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ కొత్త ఇల్లు నిర్మించుకునేందుకు, మరణ ధృవీకరణ పత్రాలు అందచేసేందుకు భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని గ్రామస్థులు మండిపడ్డారు. గ్రామంలో పారిశుధ్యపనులు నిర్వహించకుండా అక్రమంగా చేతులు తడుపుకోవడమే పనిగా పెట్టుకున్నారని గ్రామస్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇంటి పన్నులు కడితేనే వీధి దీపాలు వెలుగుతాయని, ధృవపత్రాలు అడిగితే 5వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నాడని ఆదార్ కార్డులో పేరు మార్పునకు 3 వేలు డిమాండ్ చేస్తున్నాడని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ స్పందించి అవినీతికి పాల్పడుతూ గ్రామాభివృద్ధిని విస్మరిస్తున్న పంచాయితీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని సూచించారు. కలెక్టర్ వెంటనే స్పందించకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు.

సింగూర్ పంచాయతీ కార్యదర్శి రంగయ్యని నిలదీస్తున్న గ్రామస్థులు



వనదుర్గమ్మను దర్శించుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ

పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మ, నల్గొండ, వరంగల్ జిల్లాల నుంచి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం అందుకున్న ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి సోమవారం ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు.అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఎమ్మెల్సీ వెంట పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి ఉన్నారు.

12న టేక్మాల్ సొసైటీ మహాజన సమావేశం

టేక్మాల్, మార్చి 10 ప్రభాతవార్త : ఈనెల 12వ తేదీన టేక్మాల్ సహకార సంఘ సమావేశం నిర్వహించినట్లు సొసైటీ ఇంచార్జ్ సీఈవో సాయిలు తెలిపారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం టేక్మాల్ మహాజన ఉదయం 11 గంటలకు టేక్మాల్ సంఘం యొక్క గొల్లగూడెం గోదాం లో కూచన్‌పల్లి యశ్వంత్‌రెడ్డి చైర్మన్ అధ్యక్షుల వారి అధ్యక్షతన మహాజన సభ సమావేశం నిర్వహించినట్లు సీఈఓ తెలిపారు. ఈ సమావేశంలో డిసిఓ ఇచ్చిన ఎంక్వైరీ రిపోర్టు గురించి చర్చించుట, అధ్యక్షుల వారి అనుమతితో సాధారణ అంశముల గురించి చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. సొసైటీ పాలకవర్గ సభ్యులతో పాటు రైతులు సకాలంలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రణయ్ హత్య కేసులో న్యాయస్థానం తీర్పుపై హర్షం

టేక్మాల్, మార్చి 10 ప్రభాతవార్త: నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో కుల ఉన్మాదంతో ప్రణయ్‌ని హత్య చేసిన నిందితులకు న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పట్ల 'సామాజిక హక్కుల సంఘం' (సాహసం) హర్షం వ్యక్తం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాశం అన్నారు. సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ అనాగరిక సమాజంలో నాగరికతను కాపాడుతూ అసాంఘిక కార్యక్రమాలను అదుపు చేయడం కోసం ఈ దేశ ప్రతిష్టను ప్రజలను కాపాడడం కోసం ఏర్పాటుచేసిన న్యాయవ్యవస్థ ఇలాంటి తీర్పులను వచ్చినప్పుడు ప్రజలు సుఖశాంతులతో ప్రశాంతంగా బతుకుతారని న్యాయవ్యవస్థ బ్రతికున్నంత కాలం అసాంఘిక కార్యక్రమాలు చేసే శక్తులకు ఇలాంటి తీర్పులు హెచ్చరికగా ఉంటాయని కులం పేరుతో మతం పేరుతో అల్లకల్లోలం జరుగుతుంటే న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోదని ఈ తీర్పు వల్ల మరోసారి రుజువైందని ప్రకాశం అన్నారు.

10 విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

పాపన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు యాదయ్య విద్యాసామాగ్రి (పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, కంపాక్స్ బాక్స్)లను అందచేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశం, రమేష్, మోహన్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, నర్సింలు, రియాజ్, కృష్ణ కాంత్, రవికాంత్, విశ్వనాథ్, పద్మ, ఇందిరా, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చౌటకూరు, మార్చి 10, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరత్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. 51 మందికి కళ్యాణలక్ష్మి, 3గ్గురికి షాదీ ముబారక్ చెక్కులను (54లక్షల 06వేల 264 రూపాయల విలువైన) అందచేశారు. కార్యక్రమంలో జోగిపేట ఏంఎసి చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, కలాలి ఈశ్వర్‌గౌడ్, రామాగౌడ్, వెండికోలు రాములు, చిన్నరోళ్లపాటి రాజశేఖర్, చక్రియాల ఆలయ కమిటి కమిటి చైర్మన్ భానూరి లక్ష్మయ్య, కైసర్ రఘునాయక్, మల్లికార్జున్‌గౌడ్, సుదనయ్య రామస్వామి, సుధాకర్, మహేందర్‌రెడ్డి, గొల్ల మహేష్, శివకుమార్, వసంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భక్త మార్కండేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

నారాయణఖేడ్, మార్చి 10, ప్రభాతవార్త: పట్టణ పరిధిలోని వెంకటాపూర్ చౌరస్తాలో కొత్తగా ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు పూర్తయిన ఆలయంలో సోమవారం భక్తులు చంద్రమౌళిశ్వరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకం, మహా మంగళహారతి, సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నేత్ర పర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి బంధువులు, భక్తులు పాల్గొన్నారు. పూజలకు చేరుకున్న భక్తులకు సామల బశేట్టి చంద్రకళ ఆధ్వర్యంలో మహాప్రసాద వితరణ నిర్వహించారు.

నేడు కంగ్టికి కేదార్‌నాథ్ ఆలయ పూజారి రాక

కంగ్టి, మార్చి 10, ప్రభాతవార్త: కేదార్‌నాథ్ ఆలయ ప్రధాన పూజారి శివలింగస్వామి ఈ నెల 11న కంగ్టికి రానున్నట్లు శ్రీబసవ మల్లన్న ఆలయ అర్చకులు పేర్కొన్నారు. శ్రీ బసవ మల్లన్న ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్‌స్వామి ఆధ్వర్యంలో శ్రీ మల్లన్నస్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించకుని పునీతుల కావాలని సూచించారు.

మోర్గి చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

నాగల్‌గిద్ద, మార్చి 10, ప్రభాతవార్త: మండల పరిధిలోన మోర్గి చౌరస్తాలో సోమవారం బిఆర్ఎస్ యువనాయకులు మహారెడ్డి రోషన్‌రెడిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సూర్య ప